మెనూ ప్రకారం భోజనం

- మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహశీల్దార్లు, ఎంపీడీఓలు
- నాణ్యత పాటించకపోతే ఏజెన్సీ నిర్వాహకులకు చర్యలు తప్పవని హెచ్చరిక
- విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన అధికారులు



తాండూరు రూరల్: మల్కాపూర్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని శనివారం తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీఓ విశ్వప్రసాద్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడారు. నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మీ, మాజీ ఎంపీటీసీలు రఘునాథ్రెడ్డి, రవిసింధే, గని కార్మిక సంఘం చైర్మన్ పండరిలు పాల్గొన్నారు.

పరిగిలో..

పరిగి: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ ఆనంద్రావు సూచించారు. మండల పరిధిలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్, ఎంపీడీఓ కరీం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: ముజాహిద్పూర్ మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయా మీడియాలో కథనాలు ప్రచురితం కావడంతో జిల్లా అధికారులు స్పందించి దిద్దుబాటు చర్యలను ప్రారంభించారు. కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ నాయక్ వసతిగృహానికి వెళ్లి పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించారు. మిషన్ భగీరథ డీఈ సుబ్రహ్మణ్యం వసతిగృహానికి చేరుకుని నూతన బోరు మోటార్ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి శ్రీదేవి, కేజీబీవీ ప్రత్యేకాధికారి దేవి, పంచాయతీ కార్యదర్శి సంతోశ్, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోధనలో నిర్లక్ష్యం చూపొద్దు..

దోమ: విద్యా బోధనలో ఉపాధ్యాయులు ఎలాంటి నిర్లక్ష్యం చూపొద్దని ఎంపీడీఓ మహేశ్బాబు సూచించారు. దోమ మండల పరిధిలోని దొంగ ఎన్కేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు.



పరిగి: మధ్యాహ్న భోజన సరకులను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఆనంద్రావు తదితరులు



కుల్కచర్ల: శుభ్రం చేయిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ నాయక్



దోమ: దొంగ ఎన్కేపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ మహేశ్బాబు

విద్యార్థులకు పౌష్టికాహారం వడ్డించాలి

సాక్షి ఎఫెక్ట్..

దౌల్తాబాద్: విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం వడ్డించాలని తహశీల్దారు గాయత్రి పేర్కొన్నారు. శనివారం అధ్వానం.. మధ్యాహ్న భోజనం అని సాక్షిలో కథనం వెలువడడంతో తహశీల్దారు స్పందించారు. శనివారం ఉదయం మండలంలోని గోకఫసల్వాద్ ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలపై హెచ్ఎం, వంట ఏజెన్సీ నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యంలో పురుగులు ఉన్నాయని బియ్యం వండితే మెత్తగా అవుతుందని చెప్పడంతో బియ్యాన్ని మార్చి వేరే బియ్యం పంపిణీ చేయాలని డీలర్కు సూచించారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు గుడ్డు అందించాలని సూచించారు.

ప్రజా పాలనపై అవగాహన

హస్నాబాద్లో జనాలు లేకుండానే కళాబృందం ఆటపాట

దుద్యాల్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవ్వడంతో ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాలన.. ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తుంది. దీన్ని ఈ నెల 19న ప్రారంభించారు. ఈ ప్రజాపాలన విజయోత్సవాలను డిసెంబర్ 7 వరకు కొనసాగించనున్నారు. కలెక్టర్, డీపీఆర్వో ఆదేశాల మేరకు మండల పరిధిలోని హస్నాబాద్లోని గాంధీ చౌక్లో ప్రజా పాలన..ప్రజా విజయోత్సవాలను కళాకారులతో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన పనులు, సంక్షేమ పథకాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెంకట్ రాములు, భిక్షపతి, శ్రీనివాస్, అనుబాయి, అర్చన, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారథి కళాకారుల టీం లీడర్ దండెం వెంకట్రాములు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబధాల శాఖ డీపీఆర్ఓ చెన్నమ్మ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా కళాజాత నిర్వహించారు. మండల పరిధిలోని రుద్రారం, అంగడిరాయిచూర్, హస్నాబాద్ గ్రామాల్లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆట పాటలతో వివరించారు.



కొడంగల్ రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

ఎస్ఐ గిరి

యాలాల: సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని అందరూ కలిసిమెలసి ఉండాలని యాలాల ఎస్ఐ గిరి అన్నారు. శనివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని నాగసముందర్ గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పౌర హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వీరానందం తదితరులు పాల్గొన్నారు.



నాగసముందర్లో మాట్లాడుతున్న ఎస్ఐ గిరి

తాండూరుకు నిధులు మంజూరు

- అంతర్గత రోడ్లకు మోక్షం
- నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చర్యలు
- 1 నుంచి 8వ తేదీ వరకు ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు



బుయ్యని మనోహర్రెడ్డి

తాండూరు: గ్రామ పంచాయతీల్లోని అంతర్గత రోడ్లకు మోక్షం లభించనుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద (ఎన్ఆర్ఈజీఎస్) తాండూరు నియోజకవర్గానికి రూ.12 కోట్లు మంజూరయ్యాయి. దీంతో గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లను వేసేందుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్రెడ్డి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను ప్రతీ నియోజకవర్గంలో నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఏడాది ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే మనోహర్రెడ్డి కార్యాచరణ ప్రకటించారు. డిసెంబర్ 1నుంచి 8వ తేదీ వరకు నియోజవకవర్గంలో ప్రజా పాలన విజయోత్సవాలు చేపట్టనున్నారు. డిసెంబర్ 1న ఎమ్మెల్యే మనోహర్రెడ్డి యాలాల మండలం నుంచి ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను ప్రారంభించనున్నారు. ఇది 8వ తేదీ వరకు తాండూరు మండలం, బషీరాబాద్, పెద్దేముల్, యాలాల, తాండూరు పట్టణం, పెద్దేముల్ మండలాల్లో నిర్వహించనున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులను ప్రారంభించనున్నారు. ఎన్ఆర్జీఎస్ నిధుల్లో పెద్దేముల్ మండలానికి రూ.2.95 కోట్లు, బషీరాబాద్ మండలానికి రూ.2.75కోట్లు, తాండూరు మండలానికి రూ.2.75 కోట్లు, ఉమ్మడి పెద్దేముల్ మండలంలో భాగమైన కోట్పల్లి మండలానికి రూ.80 లక్షల చొప్పున కేటాయించారు. ప్రజల అవసరాలను బట్టి గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టాలని ఎమ్మెల్యే మనోహర్రెడ్డి అధికారులను ఆదేశించారు.

భూసేకరణ రద్దు హర్షణీయం

కొడంగల్ రూరల్: భూ నిర్వాసితుల పోరాట ఫలితంగా ప్రభుత్వం లగచర్ల ఫార్మా కంపెనీ భూ సేకరణ నోటిఫికేషన్ను రద్దు చేయడం హర్షణీయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం వెంకటయ్య, బుస్స చంద్రయ్య, కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘం నాయకుడు కొత్తురు చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యార్థులతో భోజనం..

బొంరాస్పేట: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో చోటుచేసుకుంటున్న సంఘటనల కారణంగా ఈ పథకం అమలులో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారం అధికారులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్నారు.



బొంరాస్పేట జెడ్పీహెచ్ఎస్లో.. విద్యార్థులతో కలిసి భోంచేస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



తాండూరు టౌన్లోని ప్రభుత్వ పాఠశాలలో నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తాండూరు టౌన్: ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు భోజన వసతిని మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం తాండూరు పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే గురుకులాల్లో భోజనంలో నాణ్యత కొరవడటం బాధాకరమన్నారు. గురుకులాలపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఫుడ్ పాయిజన్ ఘటనలు తరచూ జరుగుతున్నాయన్నారు. ఈ విషయంలో విచారణ చేపట్టి, కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బంద్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ తాండూరు డివిజన్ నాయకులు నవీన్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను బంధ్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరి



శ్రావణ్కుమార్ దంపతులను సన్మానిస్తున్న సిబ్బంది

మర్పల్లి: ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాములు యాదవ్ అన్నారు. శనివారం మర్పల్లి మండల పంచాయతీ రాజ్ శాఖలో ఏఈ శ్రావణ్కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజమల్లయ్య సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాములుయాదవ్ మాట్లాడారు. అనంతరం ఆయనకు కార్యాలయ అధికారులు, సిబ్బంది, పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

యాలాల: మండలంలోని చెన్నారం ప్రాథమిక పాఠశాలలో శనివారం బీసీ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణచారి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు తన వంతుగా పలకలు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్రెడ్డి, హెచ్ఎంలు లక్ష్మీకాంతరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కురిహిని జాండ్రసంఘం వనభోజనాలు

దౌల్తాబాద్: కార్తీకమాసం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కురిహిని జాండ్ర సంఘం శనివారం వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మంతశ్రీనివాస్ మాట్లాడారు.

కుదురుమల్ల పాఠశాలలో ఫుడ్ మేళా

30కి పైగా వంటకాలతో ప్రదర్శన

దుద్యాల్: మండల పరిధిలోని కుదురుమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్మేళాను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 6వ, 7వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆహారం తయారీకి సంబంధించిన పాఠ్యాంశాలు ఉండడంతో ఆ తరగతులకు చెందిన విద్యార్థులకు మాత్రమే ఫుడ్ మేళా నిర్వహించారు. రెండు తరగతులకు చెందిన విద్యార్థులు 30కి పైగా వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొచ్చారు. సంపూర్ణ ఆహారానికి సంబంధించిన వంటకాల మొదలు కొని పౌష్టికాహారం వంటకాలతో పాటు జంక్ ఫుడ్కు సంబంధించిన వాటిని తయారు చేసుకొచ్చారు. ఈ ఫుడ్ మేళాకు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గోవిందురావ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు తీసుకువచ్చిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసిన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాయన్న, ఉపాధ్యాయులు వేణుగోపాల్, తిరుపతి, శ్రీనివాస్, మంజుల, శోభారాణి, పీఈటీ శ్రీనివాస్ సిబ్బంది మెగులప్ప తదితరులు పాల్గొన్నారు.



వంటకాల తయారీని తెలుసుకుంటున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గోవిందురావ్

రైతు సంక్షేమానికి కృషి

మహబుబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సుకు ఆయా మండాలలనుంచి రైతులు, కాంగ్రెస్ నాయకులు శనివారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.



అనంతగిరి: జెండా ఊపి రైతులను తరలిస్తున్న చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల



దుద్యాల్: రైతు సదస్సుకు బయలుదేరిన రైతులు



దౌల్తాబాద్: నందారం గ్రామం నుంచి వెళ్తున్న రైతులు



తాండూరు రూరల్ నుంచి మండల రైతులు



కుల్కచర్ల: కుల్కచర్ల నుంచి బయలుదేరుతున్న రైతులు, నాయకులు



పూడూరు: రైతు సదస్సుకు వెళ్తున్న రైతులు, తదితరులు



కొడంగల్ రూరల్: రైతు పండుగకు తరలివెళ్తున్న పెద్ద నందిగామ రైతులు

క్లుప్తంగా

మంత్రి సీతక్కను కలిసిన మండల నాయకులు



మంత్రి సీతక్కతో మండల నాయకులు

యాలాల: రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోర్వని అమృతప్ప శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సచివాలయంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్రెడ్డితో కలిసి ఆయన యాలాల మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో అక్కంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్రెడ్డి రైతు పక్షపాతి

మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్రెడ్డి

మోమిన్పేట: రైతు పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. గత యాసంగి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మధ్య దళారుల ప్రమేయాన్ని తగ్గించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామిని విడతల వారీగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ జయశంకర్, ఏఈఓలు పెంటయ్య, చంద్రిక, నాయకులు సుబాష్గౌడ్, ఎ రాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓగా బాధ్యతలు చేపట్టిన భావన



భావన

దుద్యాల్: దుద్యాల్ క్లస్టర్ వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారిగా భావన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉంటానన్నారు. వ్యవసాయంపై రైతులకు ఉండే సందేహాలను నివృతి చేసి తగిన సలహాలు సూచనలు ఇస్తానన్నారు.

సమగ్ర ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

యాలాల: సర్వశిక్ష అభియాన్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను వెంటనే విద్యాశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలని సమగ్ర ఉద్యోగులు డిమాండ్ చేశారు. శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి యాలాల ఎంఆర్సీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా, విద్యాశాఖలో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమపై ప్రభుత్వాలు చిన్నచూపు చూడటం తగదన్నారు. తమ సమస్యను పరిష్కరించకపోతే మెరుపు సమ్మెకు సైతం దిగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర ఉద్యోగులు శ్రీనివాస్, ఇస్మాయిల్, దూస వెంకటేశ్, అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలతో పేదలకు మేలు



మిట్టకంకల్లో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పూడూరు: వైద్య శిబిరాలతో పేదలకు మేలు కలుగుతుందని మాజీ సర్పంచ్ శ్యాంకుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మిట్టకంకల్ గ్రామంలో చేవెళ్లలోని పట్నం మహేందర్రెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె, కిడ్నీ, థైరాయిడ్, కంటి చూపు, బీపీ, షుగర్ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, బందయ్య, మాణిక్యం, దేవయ్య, రాజు, శ్రీనివాస్, రమేష్, మహేందర్కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

పరిగి: మాలల సంఖ్య తక్కువ ఉందని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయని మాలల సత్తా ఎంటో చూపించే సమయం ఆసన్నమైందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదివారం హైదారాబాద్లో నిర్వహించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలన్నారు. కోళ్ల యాద య్య, విజయ్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.